బాలసాహితి

స్వర్గారోహణ

కె. రామచంద్రరావు

గౌబా అనే తోటమాలి స్వర్గలోకంలో నివసించాలని గాఢంగా అభిలషించేవాడు. పసితనంనుంచి అందుకై కలలు కన్నాడు. అయితే అక్కడకు వెళ్ళడం ఎలా? స్వర్గలోకానికి ఈ స్థూలదేహంతో వెళ్ళడం అసాధ్యమని ఎవరైనా చెప్పితే "అది వట్టి మూర్ఖత. నేను నేనుగానే వెళ్లాలి. నా వెంట నేను అభిమానించే వాళ్ళంతా రావాలి" అనేవాడు.

పుచ్చపువ్వులా వెన్నెలకాస్తున్న పూర్ణిమనాటిరాత్రి ఒకపెద్దజంతువు దేవాలయ ప్రాంగణంలోని అరటి తోటలో తిరుగుతూవుండడం గౌబా చూశాడు. అతను ఆ తోటకాపరి కనుక వెంటనే ఒక పెద్ద కర్ర తీసుకొని "ఓసి! క్షుద్రజంతువా! ఎందుకున్నావు అక్కడ? ఈ తోట పవిత్ర దేవాలయానిదని నీకు తెలియదా?" అని పెద్దగా అరుచుకుంటూ ఆ తావుకు పరుగుతీశాడు.

ఆ జంతువు గౌబా అరుపులను లక్ష్యపెట్టకుండా తోటవెంబడి తిరుగుతూనే వుంది. అది ఒక తెల్లని ఏనుగ! ఎంత తెల్లగా వుందంటే హిమాలయపర్వతశిఖరాగ్రంమీద కురిసే మంచు అంత తెల్లగా వుంది. దాని తొండం వెండి స్తంభంలా, దంతాలు పెద్దవిగా, అందంగా నోరు ఎర్ర గన్నేరులా, చెవులు పెద్ద దంతపు విసనకర్రల్లా, కళ్లు తళతళ మెరిసే వజ్రాల్లా వున్నాయి.

గౌబా ఆ జంతువువంక ఆశ్చర్యంగా చూశాడు. తెల్లని ఏనుగలు స్వర్గలోకానికి చెందుతాయనీ, ఏదో ఒక ప్రత్యేక కార్యంపై భూలోకానికి వస్తాయనీ, మానవుడు వాటిని దర్శించడం శుభసూచన అనీ పురాణగాథలలో చదివిన విషయం అతనికి జ్ఞాపకం వచ్చింది. "దీని అర్థం ఏమైవుంటుంది? ఈ తెల్లఏనుగ ఎందుకు వచ్చివుంటుంది? నా ప్రార్థనలను భగవంతుడు ఆలకించి ఈ నిర్భాగ్య గౌబాను స్వర్గలోకం తీసుకురమ్మని ఈ తెల్ల ఏనుగను పంపించాడా?" మొదలైన ప్రశ్నలు ఉదయించాయి.

"ఓ గజేంద్రమా! నా శ్రమ ఫలితమైన ఈ తోటను నాశనం చెయ్యకు. ఈ ఫలములన్నీ దేవునికై ప్రత్యేకించబడినాయి" అన్నాడు ఏనుగను ఉద్దేశించి.

ఆ తెల్లఏనుగ అతని వంకచూసి అతనివైపు కదిలి అతనిని భయపెట్టసాగింది. అయితే గౌబా భయపడి పారిపోలేదు. పైగా ఆ ఏనుగముందు మోకరిల్లి "జీవజాలంలో కెల్ల సౌందర్యమైనదానా! నీ దర్శనం వలన నా జన్మపావనమైంది. నీకు ప్రణామములు" అన్నాడు చేతులు జోడించి.

ఠీవిగా ఆ ఏనుగ "నీ కోరిక ఏమి?" అంది. గౌబా లేచి నిలబడి "నేను ఈ జీవితంతో విసిగి విసిగి వేసారిపోయాను. స్వర్గలోకంలో జీవించాలనే కోరికగా వుంది' అన్నాడు.

"అయితే స్వర్గలోకంలో ఆనందమయ జీవితం గడిపేందుకు నీవేమి చేశావు? నీ అర్హతలేమి? నువ్వు కనీసం దేవాలయ అర్చకుడవు కూడా కాదే" అంది ఏనుగ ఘీంకరిస్తూ.

"నా మొర ఆలకించమని ప్రార్థిస్తున్నాను. నా జీవితం అంతా ఈ తోట సంరక్షణకు వెచ్చించాను. ఈ స్వామికి అందమైన పూవులను

పూయించాను. ఈ దేవుని ఆరగిం పుకు అనేకపండ్లను పండించాను. నే నెవరికి అపకారము చెయ్యలేదు" అన్నాడు గాబా.

"బాగుంది. నేను తిరిగి పౌర్ణమి నాడు భూలోకానికి వస్తాను. నాకోసం వేచివుండు. స్వర్గలోకానికి ఎగిరిపోయేటప్పుడు నా తోకను గట్టిగా పట్టుకుని నా వెంబడిరా. అర్థమైందా?" అని హెచ్చరించింది ఏనుగ.

గాబా ఆనందం పట్టలేక పోయాడు. వంగి నమస్కరించి పండిన అరటిపండ్ల అత్తలమును స్వీకరించమని అందిచ్చాడు. ఏనుగ వాటిని ఆరగించి "నువ్వొక్కడవు స్వర్గలోకం వచ్చి ఏమి చేస్తావు?" అని అడిగింది.

"ఒక్కడినా? ఒక్కడినే ఎందుకు వస్తాను? అతివాగుడుగల భార్యను, పెంపుడు కోతినీ నేను విడిచి రాను" అన్నాడు గాబా.

ఏనుగ గట్టిగా నవ్వి "అయ్యో! మానవుడా! నేను ఇందరనూ ఎలా తీసుకు వెళ్ళగలను?" అని ప్రశ్నించింది.

"నువ్వు తీసుకు వెళ్లడానికి అనుమతిస్తే ఆ ఏర్పాట్లన్నీ నేను చేస్తాను. నా భార్య నా నడుం పట్టు తుంటుంది. కోతి నా మెడ పట్టుకుం టుంది" గాబా మాటలకు ఏనుగ ఆశ్చర్యపడింది. చివరకు అనుమతిం చింది. అతను తన కృతజ్ఞతను వెల్ల డించేనరికే ఆ ఏనుగ స్వర్గాభి ముఖంగా ఎగిరిపోయింది. సంభ్ర మాశ్చర్యాలతో గాబా చూపు కందిన మేరకు అటే చూస్తూ నిల బడిపోయాడు.

అనంతరం ఇంటికి పరుగు పరుగున వెళ్ళి భార్యతో వైకుంఠ యాత్రను గురించి సవివరంగా చెప్పాడు. భర్త మాటలకు ఆమె విస్తుపోయింది. తన భర్తకు మతి చలించిందేమో అనుకొంది.

"ఈ అవకాశాన్ని మాత్రం నేను జారవిడుచుకోను. నువ్వు నా వెంట రావా? సరే! కోతి వస్తుంది చాలు" అన్నాడు గాబా.

కొద్దిక్షణాలుపోయాక ఆమె తన సుముఖతను వెల్లడించింది. కాని భర్త పొందినంత ఆనందాన్ని ఆమె పొందలేకపోయింది. ఈ జీవితం లోని సౌఖ్యాలనన్నిటినీ ఆ స్వర్గ లోకంలో పొందలేనేమోనని ఆమె భయం. గాబా కోరికపై ఈ వైకుంఠయాత్ర ఏర్పాట్లు అన్నీ రహస్యంగా జరగాలనే నిర్ణయానికి వచ్చారు యిద్దరూ.

అయితే ఆ అతివాగుడు స్త్రీ ఇటువంటి శుభవార్తను తన బంధువులకు చెప్పకుండా ఎలా వుండ గలదు? తన ముసలి అత్తనుంచి, మేనల్లుళ్ళు, మేనకోడళ్ళనుంచి, గౌరవించే గుడిపూజారినుంచి కలవు

బాలగేయం:

ఎదురు ప్రశ్న

అలపర్తి వెంకటసుబ్బారావు

'రామం' అను బాలుడొకడు
రామదండు స్థాపించెను!
తుంటరీండ్ర తోడగూడి
కొంటెపనులు చేయసాగె!

గ్రామజనం ఈ విషయం
రామం తండ్రికి చెప్పగ,
"మది నాటగ ఒక్కమాట
మానవునకు చాలుగదా!

"వీలుజూచి బుద్ధిజెప్ప
వలె"ననుకున్నాడు తండ్రి!
కాని - వీలుదొరకలేదు.
కడకు ఒక్క దివసంబున -

"నెఱిసె కొన్ని వెండ్రుకలివె!
నీ తలలో చూడు! నాన్న!
తెలియజెప్పు వెండ్రుకేల
తెల్లబడునో వివరముగా?"

అని, రామం ప్రశ్నించెను!
అపుడు - తండ్రి, బుద్ధిజెప్ప
అదనిదియని మదిదలంచి
అనియె నిట్లు కొడుకుతోడ;

"కొడుకుజేయు ప్రతీ ఒక్క
కొంటెపనికి నా తలలో
తెల్లబడెను ఒక వెండ్రుక
కల్లగాదు నిజము బాబు!"

"అయితే మరి, తాత కేల!
అన్నికురులు తెల్లబడెను!
కొంటెపనులు నీవుజేసి
ఉంటివేమొ! ఎక్కువగా!"

అని, రామ్మం ఎదురు ప్రశ్న
అడిగినాడు - అంత...తండ్రి
గుక్క త్రిప్పుకొనగలేక
పక్కున ఒక నవ్వు నవ్వె!

పుచ్చుకోకుండా ఎలా వెళ్ళగలదు? తమకు ఇన్ని సంవత్సరాలుగా పాలు, పెరుగు, నూనె, బట్టలు యిచ్చిన గ్రామస్తులు ఏమనుకుంటారు? పోనీ తన భర్త దేవాలయ ఆరామానికి చేసిన సేవకు మెచ్చి భగవంతుడు ఒక తెల్లఏనుగను ఆ భక్తులను తీసుకు రమ్మని పంపించాడని ఎందుకు చెప్పకూడదు? ఈ సామాన్యప్రజలు అసూయపడతారేమో! పోనీ, పడనీ; ఏంపోయింది?

ఆ పూర్ణిమనాటి రాత్రి తన బంధుమిత్రులను తమ వెంట స్వర్గలోకం తీసుకువెడతానని ఆమె వాగ్దానం చేసింది.

నిండు పున్నమచంద్రుడు చల్లని కిరణాలను ప్రసరిస్తున్నాడు. గాబా యింట్లో కోలాహల మధికమైంది. తోటలో దూరంగా తెల్లఏనుగ ప్రత్యక్షమైంది.

దేవాలయ అర్చకులు గాఢ సుషుప్తిలో వున్నారు. చప్పుడు కాకుండా వైకుంఠ యాత్రికుల జట్టు తోటలోనికి ప్రవేశించింది. అంతమంది ప్రజలను చూసేసరికి ఆ గజేంద్రునికి ఆనందమైంది. గాబాకు, అతని భార్యకు వీడ్కోలు చెప్పడానికే ఇంతమందీ వేంచేశారని ఆ ఏనుగ భావించింది.

ఆ ఏనుగ మోకాళ్లపై వంగగానే గాబా దాని తోకను గట్టిగా పట్టుకున్నాడు. కోతి అతని మెడను పట్టుకుని భుజాలపై కూర్చుంది. గాబా భార్య అతని నడుమును, ఆమె ముసలి అత్త ఆమెను, ఆ అత్తను మేనల్లుడు, ఆతనిని... ఇలాగే అంతా ఒకరిని పట్టుకొని ఒకరు వ్రేలాడుతూ గొలుసులా వున్నారు.

వైకుంఠ యాత్రికుల జట్టును తీసుకుని తెల్ల ఏనుగ అంతరిక్షానికి ఎగిరింది. హిమాలయ శిఖరాలను అధిగమిస్తూండగా ఇక తమ గమ్యస్థానానికి చేరుతున్నామని సంతోషించాడు గాబా!

ఈలోగా జట్టువారిలో కబుర్లు మొదలైనాయి. కోతి మాత్రం నిశ్శబ్దంగా వుంది. గాబాను పట్టుకొని నిద్రలో మునిగింది అది. మిగిలినవారు తమ భవిష్యజ్జీవనం గురించి చర్చించ నారంభించారు.

“నాకు చెప్పండి, స్వర్గలోకంలోని ప్రజలు మనవంటి సామాన్యులను అభిమానిస్తారా?” అని అడిగింది గాబా భార్య.

“ఓసి పిచ్చిదానా! ఎన్నిసార్లు నీకు చెప్పలేదు. ఆ లోకంలోని ప్రజల రీతులే వేరుగావుంటాయని?” అని సమాధానం ఇచ్చాడు గాబా.

కొంతదూరం పోయాక తిరిగి ఆమె ప్రశ్నించింది “ఈ విషయం చెప్పండి. నేను యింటివద్దలాగే అక్కడ కూడా కష్టపడి పని చేయాలా?”

“మనం ఏమీ శ్రమపడనక్కర్లేదు. అక్కడ డబ్బుకూ, గుడ్డకూ ఇబ్బంది వుండదు. నువ్వు చివరకు వంటకూడా చెయ్యనక్కర్లేదు. దేవకన్యలే వండిపెడతారు” అని హామీ యిచ్చాడు గాబా.

మరికొంత దూరం వెళ్ళారు.

ఆలస్యం

తండ్రి: ఏమిట్రా వెధవా. ఇలా రైలు దిగానో లేదో, అప్పుడే డబ్బులిమ్మంటావేమిటి? హన్నా!

సుపుత్రుడు: అది కాదండి. మీరు వచ్చిన అరగంటకి అడుగుదా మనుకున్నా. తీరా చూస్తే, రైలే అరగంట లేటుగా వచ్చింది.

“ఈసారి చెప్పండి. అక్కడ పెద్ద రకం చేపలు దొరుకుతాయా అని అత్త అడుగుతూ వుంది” అని అడిగింది గాబా భార్య.

“ఓసి నీచురాలా! అలాంటి అసహ్యమైన వాటిగురించి ఆలోచించకండి మనం స్వర్గలోకం వెళుతున్నాం” ఈ హెచ్చరికతో ఆమె మౌనం వహించింది. ఇంతలో ఆమె మేనల్లుడు “మామా! అక్కడ గొర్రెలుంటాయా?” అని అడిగాడు.

“నోరు ముయ్యి”అని అరిచాడు గాబా.

కాని ఎంతో కాలం గాబా భార్య మౌనంగా వుండలేక పోయింది. “మరొక్క విషయం అడుగుతాను దయచేసి చెప్పండి. అక్కడ కర్బూజా పుచ్చకాయలు దొరుకుతాయా?” అని అడిగింది.

“మాట్లాడకు పిచ్చిదానా! అక్కడ తప్పక దొరుకుతాయి. అవి అంటే దేవతల కెంతో ఇష్టం” అని విసుక్కున్నాడు గాబా.

ఆమెకు పరమానందమైంది. ఆశ్చర్యంతో “ఎంత పెద్దవి

ఉంటాయి ?" అని ప్రశ్నించింది కుతూహలం ఉట్టిపడగా.

ఈ పర్యాయం గాబా సహనం కోల్పోయాడు. కోపంతో "ఇంత పెద్దవి మూర్ఖురాలా!" అని పట్టు విడిచి రెండు చేతులూ బార చాచాడు.

ఇక ఆపైన ఏమైందో ఊహించుకోండి! వైకుంఠయాత్రికుల జట్టుకు ఎట్టి గతి పట్టింది?

ఆ ప్రయాణీకులందరూ భూపతనమైనారు. కాని కోతిమాత్రం గాబా పట్టువిడిచి నంతనే త్రుళ్ళిపడి ఏనుగపై కురికింది. అందువల్ల అది స్వర్గలోకం ప్రవేశించ గలిగింది. మిగిలిన వారందరూ ఆ ఏనుగదయ వలన దేవాలయం తోటలో సురక్షితంగా నేలకూలారు. ఆ క్షణం నుంచీ గాబా విచారగ్రస్తుడైనాడు. స్వర్గలోకం వెళ్ళలేక పోయానని కంటే, తను ఆప్యాయంగా పెంచుకున్న కోతి తనను విడిచి వెళ్ళిపోయిందే అని. ఆ విచారంతోనే ప్రతిదినం దేవాలయానికి వెళ్ళి భక్తిశ్రద్ధలతో పూజ చేవాడు తన కోతిని తన కిప్పించమని.

ఒకరోజు రాత్రి కోతి కిచకిచ ధ్వని విని గాబా ఆత్రంతో తలుపు తెరిచాడు. కోతి ప్రత్యక్షమైంది.

"ఏమమ్మా! తిరిగివచ్చావా?" అన్నాడు గాబా ఆప్యాయంగా. కోతి తల ఆడించింది.

"స్వర్గలోకం ఎలా వుంది?"

"అక్కడ కాయలూ లేవు ఏమీ లేవు. అరటిపళ్ళూ లేవు, కర్బూజ పుచ్చకాయలూ లేవు" అంటూ కోతి చటుక్కున గాబా పైకురికి అతని చేతుల్లో యిమిడిపోయింది.

(మూల కథ : ఎన్. గంగూలీ) ★

'అనాసిన్' లోని నాలుగు మందులతో మీ బాధా విముక్తిని పొందండి

'అనాసిన్' నాలుగు మందులయొక్క వైజ్ఞానిక మిశ్రమము ఇది వరముల ముఖ్య స్థానములందు తీవ్రమైన మిశ్రమచర్యమ ఆరిపి, నొప్పి, తలనొప్పి, జలుబు, జ్వరం,పన్నునొప్పి మరియు కండరాల నొప్పులనుండి శీఘ్రవిముక్తి కలిగించును

అనాసిన్‌లో ఇవి ఉన్నవి

1. క్వినైన్ : అధికశక్తినిచ్చు మరియు జ్వరనివారణ మొదల్పు గుణాలకు ప్రఖ్యాతి గాంచినది. జ్వరాన్ని తగ్గించడంలో మిక్కిలి శక్తిగలది.
2. కఫీన్ : బలహీనానికి మరియు చిక్కిపోయినవారలకు తగిన ఔషధమని విరివిగా వాడబడుచున్నది.
3. ఫినాసిటిన్ : తీవ్రమైన బాధా నివారణి జ్వరనివారణి యని ఖ్యాతిచెందినది.
4. అసిటైల్ సాలిసిలిక్ ఆసిడ్ : తలనొప్పి, మరియు అలాంటి బాధలను పోగొట్టుటకు ఉపయుక్తమైనది.

ఈ నాలుగు మందులు సరిగ్గా వైద్యునియొక్క ఔషధయోగము వలె పనిచేయును 'అనాసిన్' గుండెకు హాని కలిగించదు కడుపును అపకతవక చేయదు. నొప్పి, తల నొప్పి జలుబు పన్ను నొప్పి మరియు కండరాల నొప్పులనుండి శీఘ్రంగా సురక్షితమైన మరియు యథార్థమైన విముక్తి కొరకు ఎల్లప్పుడూ 'అనాసిన్'నే వాడండి.

లక్షలాది మందికి బాధావిముక్తిని కలిగించును

A. 44